# 3

# యేసు, పాత నిబంధన, మరియు మీరు

## (మత్తయి 5:17-20)

కొండమీద ప్రసంగంలోని (5:17–48) మరో నూతన విభాగానికి మనం చేరుకున్నాం. ధన్యతల (5:3–12) భాగం ప్రథమ పురుషములో[1] ఎక్కువగా చెప్పబడింది: "ఆత్మ విషయమై దీనులైనవారు ధన్యులు, పరలోక రాజ్యము *వారిది*" (3 వచనం; నొొక్కి చెప్పింది నాది). యిలా చెబుతూ ఎనిమిదవ ధన్యతకు వచ్చేసరికి యేసు ప్రభువు మధ్య పురుషములో గురించి చెప్తున్నారు. "నా నిమిత్తము జనులు *మిమ్మును* నిందించి, హింసించి, మీ మీద అబద్ధముగా చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు *మీరు* ధన్యులు" (11 వచనం; నొక్కి చెప్పింది నాది). ప్రభావం గురించి వివరించబడిన భాగమంతయు (13–16 వచనాలు) మధ్య పురుషములో ఉంది. "*మీరు* లోకమునకు ఉప్పయియున్నారు"; "*మీరు* లోకమునకు వెలుగైయున్నారు" (13ఎ, 14ఎ వచనాలు; నొక్కి చెప్పింది నాది). మూడవ విభాగము (17–48 వచనాలు), మధ్య పురుషములో సంబోధించినప్పటికి (మీరు), ఉత్తమ పురుషములో ("నేను")ని గురించి నొక్కి చెప్పబడింది. మొదటి మాటలను (17–20 వచనాలు) గమనించండి. ఎంత తరచుగా "నేను" అన్న పదం వాడబడిందో గుర్తించండి: "నేను వచ్చితిని," "నేను రాలేదు," "నేను చెప్పునది" మరియొకసారి "నేను చెప్పునది."

మత్తయి 5:17–48 వాక్యభాగంలో అంతర్లీనంగా ఉన్న ఒక ప్రధాన ఉద్దేశాన్ని మనం గమనించగలము. అది మోషే ధర్మశాస్త్రానికి, యేసు క్రీస్తుకు ఉన్న సంబంధం (మరియు ధర్మశాస్త్రాన్ని యూదులు దరుపయోగం చేస్తున్న విధము). ఈ విభాగము మొదట పరిచయముతో (17–20 వచనాలు) ప్రారంభమవుతుంది. తరువాత ఆ భాగంలో చెప్పబడిన సూత్రములకు అనుబంధంగా ఐదారు ఉదాహరణలు[2] ఇయ్యబడ్డాయి. ఈ పాఠములో ప్రారంభ వాక్కులను అధ్యయనం చేద్దాము. తరువాత భాగములో తత్సంబంధ ఉదాహరణ లను అధ్యయనం చేద్దాము.

### యేసు, దేవుని వాక్యాన్ని గౌరవించాడు (5:17, 18)

**వాక్యం నెరవేర్చబడాలి (17 వచనం)**

"ధర్మశాస్త్రమునైనను, ప్రవక్తల వచనములనైనను కొట్టివేయవచ్చితినని తలంచవద్దు" (17ఎ వచనం) అన్న మాటలతో మన వాక్య భాగం ప్రారంభమవుతుంది. యిక్కడ చెప్పబడిన "ధర్మశాస్త్రము," మరియు "ప్రవక్తలు"[3] ప్రస్తుత పాత నిబంధనలోని రెండు భాగాలు. ఒక్కొసారి ఈ రెండింటి సమాచారాన్ని పాత నిబంధనగా పిలుస్తుంటాం (మత్తయి 7:12; 11:13; 22:40; యోహాను 1:45; అపొస్తలుల కార్యములు 24:14; 28:23లను పోల్చి చూడు). యిక్కడ కూడ ఇదే భావనతో ఉపయోగించబడింది. యిక్కడ వాడబడిన "కొట్టివేయుట" (abolish) (*kataluo*[4]) అను పదమునకు "తీసివేయుట," "రద్దుచేయుట," "పనికి రాకుండా

చేయుట" అన్న అర్థాలున్నాయి. "నశింపజేయుట"[5] అన్న పదం KJVలో వాడబడింది.

ధర్మశాస్త్రాన్ని గాని ప్రవచనాలను గాని కొట్టివేయుటకు నేను రాలేదు అని యేసు చెప్పవలసిన అగత్యత ఆయనకు ఎందుకుంది? ఆయన *సహజంగానే* ఈ మాటలను చెప్పియుండవచ్చు. అయితే అప్పటికే యేసు మీద అనేక విమర్శలు ఉన్నాయి. యేసునకు, యూదులకు, యూదా మత నాయకులకు మధ్య ఉన్న వివాదాలను మత్తయి పేర్కొనలేదు గాని, యితర సువార్తలతో వీరి మధ్య సబ్బాతు విషయమై తలెత్తిన వివాదాన్ని చూడగలం (మార్కు 2:24; యోహాను 5:16, 18). ఒకవేళ ఇటువంటి సంఘటనలు తరువాతి కాలంలో చోటుచేసుకుని యుండినా గాని, యేసునకు, మతాధిపతులకు మధ్య విభేదాలు తలెత్తి అప్పుడు గాని తరువాత గాని మోషే ధర్మశాస్త్రం నుండి ప్రజలను వేరు చేస్తున్నందుకు ప్రకటింపవలసిన అవసరత యేసుకు తోచియుండవచ్చు.

ఇంకా చెప్పాలంటే, ఆయన *తక్షణ* ఉద్దేశం ఏంటి, ధర్మశాస్త్రాన్ని కొట్టివేయడం కాదు. మోషే ధర్మశాస్త్రం పట్ల ఆయనకు గౌరవం లేదన్న భావనను స్పరించేలా ఉండే సంచలనాత్మక వ్యాఖ్యాలను ఆయన చేయబోతున్నాడు. యిటువంటి వ్యాఖ్యలు చేయబోయేముందు బయలుపరచబడిన దేవుని చిత్తంపట్ల తనకు గౌరవం ఉన్న విషయాన్ని తెలియజేస్తున్నాడు.

ఇది మరో ప్రశ్నకు తావిస్తుంది: తాను ధర్మశాస్త్రాన్ని కొట్టివేయడానికి రాలేదని యేసు ప్రభువు చెప్పడంలో ఆయన *ఉద్దేశం* ఏంటి? దీన్ని ఆధారం చేసుకుని కొంతమంది ఈనాటికి, మోషే ధర్మశాస్త్రం సంపూర్ణంగా వాడుకలో ఉందని బోధిస్తున్నారు. కానీ వాక్యం ఆలాగు బోధించుటలేదు. ఉదాహరణకు, హెబ్రీయుల పత్రిక 9వ అధ్యాయంలో "*మొదటి* నిబంధన" మరియు "*నూతన* నిబంధన" గురించి చూస్తాం. తరువాత యేసును "*క్రొత్త* నిబంధనకు మధ్యవర్తిగా" చూస్తాము (1, 15 వచనాలు; నొక్కి చెప్పింది నాది). తరువాత అధ్యాయంలో, రెండు నిబంధనల గురించి చర్చిస్తూనే "రెండవ దానిని *స్థిరపర్చుటకు* మొదటి దానిని *కొట్టివేయుచున్నాడని*" గ్రంథకర్త పేర్కొంటున్నాడు (10:9బి; నొక్కి చెప్పింది నాది). దీని విషయమై పౌలు ఈలాగు వ్రాస్తున్నాడు,

> ఆయన [యేసు] మన సమాధానమైయుండి మీకును మాకును ఉండిన ద్వేషమును [యూదులను మరియు అన్యులను], అనగా విధి రూపకమైన ఆజ్ఞలుగల ధర్మశాస్త్రమును, తన శరీరమందు కొట్టి*వేయుటచేత*[6] మధ్యగోడను పడగొట్టి, మన ఉభయులను ఏకముచేసెను. ఇట్లు సంధిచేయుచు, ఈ యిద్దరిని [యూదులను మరియు అన్యులను] తనయందు ఒక్క నూతన పురుషునిగా సృష్టించెను (ఎఫెసీయులకు 2:14, 15; నొక్కి చెప్పింది నాది).

నేను ధర్మశాస్త్రమును కొట్టివేయుటకు రాలేదు అని యేసు ప్రభువు చెబుతుంటే, యేసు ధర్మశాస్త్రమును కొట్టివేశాడని పౌలు తెలియజేస్తున్నాడు. మరి ఈ రెండింటి మధ్య సంధి ఎలా? కొంతమంది మతశాఖల రచయితలు దీనికి పరిష్కార సంబంధమైనది, పాత నిబంధన ధర్మశాస్త్రమును మూడు రకాలుగా విభజించారు. అవి: అచార సంబంధమైనవి, న్యాయ సంబంధమైనవి మరియు నైతికమైనవి. దీన్ని ప్రతిపాదించినవారు, అచార మరియు న్యాయ[7] సంబంధ శాసనములు కొట్టివేయబడినవి కాని *నైతిక* సంబంధ శాసనములు కొట్టివేయబడలేదు అని వివరిస్తున్నారు. వారి మాటల ప్రకారం, మత్తయి 5:17లో చెప్పిన విధంగా యేసు *నైతిక* సంబంధ శాసనములను కొట్టివేయుటకు రాలేదు, కాని యిందులో

అనేక సమస్యలున్నాయి. అందులో ఒకటి, మోషే ధర్మశాస్త్రమును గురించి చెప్పబడిన మూడు రకాల విభజన యూదులకు మరియు ఆది క్రైస్తవులకు తెలియనివి.[8] అప్పటికాలంలో ఈ వాదన లేదు. రెండవదిగా, యేసు, నేను *నైతిక సంబంధ* న్యాయ విధులను కొట్టివేయుటకు వచ్చితినని ఆయన అనలేదు. నేను *ధర్మశాస్త్రమును* కొట్టివేయుటకు రాలేదని చెప్పాడు. "యొక పొల్లయినను ఒక సున్నయైనను" అని 18వ వచనంలో అన్న ఉద్దేశంలో ఆయనకు ధర్మశాస్త్రమంతయు మనస్సులో ఉన్నట్టు చూస్తాం.

యిక మూడవ సమస్యను యిలా వివరించవచ్చు: ధర్మశాస్త్రము ఆచార సంబంధమైనదని, న్యాయ సంబంధమైనదని లేదా నైతిక సంబంధమైనదని చెప్పడానికి ఎవరు వారికి అధికారం యిచ్చారు? యిట్టి వాదాన్ని వినిపిస్తున్న వారందరూ పది ఆజ్ఞలు ధర్మశాస్త్రానికి కేంద్రం అని నమ్ముతున్నారు. ఇదే నిజమైతే, ఆ నైతిక విధులు మనలను బంధిస్తాయి. మనం కూడ ఏడవ రోజు అయిన సబ్బాతు దినాన్ని జరుపుకోవాలి. వారంలోని మొదటి రోజైన ఆదివారాన్ని విస్మరించాలి. ఒకవేళ, మత శాఖవారు పాతనిబంధనలోని ధర్మశాస్త్రాన్ని, సబ్బాతు దినాన్ని అనుసరిస్తుంటె, ధర్మశాస్త్ర ఆచారాల్లో ఏదో ఒకదానిని అవలంబించకూడదని చెప్పుటకు ఎవరికి అధికారం గలదు? ఈ విధంగా, ధర్మశాస్త్రంలోని మూడు రకాల నియమముల వాదన సమస్యకు పరిష్కారం చూపకపోగా, మరిన్ని క్రొత్త సమస్యలను సృష్టిస్తుంది.

చెప్పబడిన సమస్యకు పరిష్కారం మత్తయి 5:17–20లోని వాక్య భాగంలో దొరుకుతుంది: "నెరవేర్చుటకే గాని కొట్టివేయుటకు నేను రాలేదు" (17బి వచనం) అని ప్రభువు తన ప్రారంభపు మాటలను ముగిస్తున్నారు. "నెరవేర్చుట" (*pleroo*) అనే మాటకు "నింపుట, పూర్తి చేయుట"[9] అని అర్థం. 17వ వచనానికి అనేక అర్థాలున్నాయి. దీనిని యిలా అర్థంచేసికొనవచ్చును.

1. "*నెరవేర్చుట* = చేయుట, తీర్చుట"
   లేదా
2. "*పూర్తి అర్థానిచ్చుట* = దీని అసలు [అర్థాన్ని] చూపుట"
   లేదా
3. "*నింపుట* = పూర్తిచేయుట."[10]

ఒకవేళ మనము దీని పూర్వపరాల్ని (ఈ వాక్యానికి తరువాత ఉన్న ఉదాహరణలు) మాత్రమే పరిశీలిస్తే, "నెరవేర్చుట" అన్న మాటకు మనకున్న మూడు అర్థాల్లో మధ్యలోనిది దీనికి అర్థానిస్తుంది: "(ధర్మశాస్త్రమునకు) పూర్తి ఆర్థానిచ్చుట," "దీని అసలు అర్థాన్ని చూపుట." ఉదాహరణకు, "వ్యభిచారము చేయవద్దని చెప్పిన మాట మీరు విన్నారు గదా. నేను మీతో చెప్పునదేమనగా, ఒక స్త్రీని మోహపు చూపుతో చూచు ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసిన వాడగును" అని యేసు ప్రభువు 27, 28 వచనాల్లో తెలియజేస్తున్నారు. పాపం చేయకుండా నివారించడం, ఖండించడం, బయట పెట్టడం వంటి వన్నీ ధర్మశాస్త్రం యొక్క ఉద్దేశపు భాగాలు (గలతీయులకు 3:19ఎ చూడు).[11] వ్యభిచరింపకూడదు అన్న ఆజ్ఞ వ్యభిచారాన్ని నియంత్రించుటకు ఏర్పాటు చేయబడ్డదే. అయితే అనేకమంది పట్టించుకోని విషయమొకటుంది. వ్యభిచారం నేరమైతే, అందుకు దారి తీస్తున్న

పరిస్థితి కూడా నేరమే. మత్తయి 5:27, 28లో యేసు ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నారు. ఈ విధంగా, ఆయన వ్యభిచారం గురించిన ఆజ్ఞ యొక్క పూర్తి రూపాన్ని యిక్కడ యిస్తున్నారు.

**అంతయూ నెరవేరువరకు (18 వచనం)**

"నెరవేర్చుట" అను పదము యొక్క ఒక నిర్వచనానికే మనల్ని మనం పరిమితి చేసుకోవట్లేదు. 18వ వచనాన్ని గమనించండి: "ఆకాశమును, భూమియు గతించిపోయిననే గాని, ధర్మశాస్త్రమంతయూ నెరవేరువరకు దానినుండి యొక పొల్లయినను ఒక సున్నయైనను తప్పిపోదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను." ఈ వాక్యము గురించి ధ్యానించకముందు ఈ వాక్య భాగంలో వాడిన పదములను గురించి ఒకసారి పరిశీలిద్దాం:

- యిక్కడ వాడబడిన "నిశ్చయంగా" అన్న పదం *amen* అన్న గ్రీకు పదం నుండి వచ్చింది. "నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను" అన్న మాట యేసు యొక్క సొంత సంతకం. మరి ఏ యితర బోధకుడు ఈ మాటలను వాడలేదు. మత్తయి యిటువంటి మాటలను 31 సార్లు నమోదు చేస్తే, యోహాను (మరి నిశ్చయముగా; *Amen*) 25 సార్లు నమోదు చేశాడు. ఈ మాట చెప్పబడిన వాక్యం లేదా వ్యాఖ్యకు మరింత ప్రాధాన్యతను మరియు అధికారమును యిస్తుంది.[12] "మీతో చెప్పుచున్నాను" అను మాట 5వ అధ్యాయానికి కీలకమైన పదరూపం (22, 26, 28, 32, 34, 39, 44 వచనాలు).
- "ధర్మశాస్త్రము" – పదము మునుపటి వచనంలో వాడబడిన "ధర్మశాస్త్రము" మరియు "ప్రవచనములు" అన్న మాటకు సంక్షిప్త రూపము. యిది పాత నిబంధన అంతటినీ సూచిస్తుంది.
- "ఆకాశమును, భూమియు గతించిపోయినను ..." అన్న మాట "ఒక అసాధ్యమైన భాషీయము కంటె ఒక ఖచ్చిత సమయాన్ని సూచించు పదమైయున్నది."[13] దీని సమానార్థ వాక్యమైన లూకా 16:17 వాక్య భాగమును దీనితో పోల్చి చూడండి. "ధర్మశాస్త్రములో ఒక పొల్లయిన తప్పిపోవుట కంటె ఆకాశమును భూమియు గతించిపోవుట సులభము." ఆకాశమును భూమియు గతించి పోవువరకు ధర్మశాస్త్రము నిలిచియుంటుందని యేసు ప్రభువు చెప్పడం లేదు. యిది పూర్తిగా "నెరవేరువరకు" మరియు "పూర్తియగువరకు" యిది జరుగదని ప్రభుని ఉద్దేశం.
- "సున్నయైనను" (ఒక చిన్న అక్షరమైనను) అను మాట గ్రీకు అక్షర క్రమంలోని బహు చిన్నదైన *iota* అను పదంనుండి వచ్చింది. అలాగే హెబ్రీ అక్షర క్రమంలో చిన్నదైన (*yod*)[14] అను పదంనుండి వచ్చియుండవచ్చు. "పొల్లు" అను పదము "కొమ్ము"[15] (*keraia*) అను పదమునుండి వచ్చినది. హెబ్రీ అక్షరములలో ఒక పదము మరొక పదమునుండి వేరుచేసి చూపుటకు ఉపయోగించు చిన్న గీతను సూచిస్తుంది.[16] ఈ రెండు పదములు కూడ పాత నిబంధనలోని సూక్ష్మ భాగములు. యేసు యొక్క మాటల భావమును యిలా కూడ తీసుకోవచ్చునని విన్నాను: "ఐ(i) అన్న అక్షరములోని చిన్న చుక్కయినను మరియు టి (t) అన్న అక్షరంలోని చిన్న అడ్డగీత అయినను కొట్టివేయబడదు. ధర్మశాస్త్రము నెరవేర్పు జరుగకుండా యిది జరుగదు."

"నెరవేరువరకు" అనే శరత్తుతో కూడిన వాక్యమును యిస్తుంది. "నెరవేరింది" అనే పదం భూతకాలములో ఉంది. అది సర్వసాధారణమైన *ginomai* ("I become"[17]) అనే క్రియా పదమునుండి వచ్చింది. KJV మరియు NKJVలో సమస్తము "నెరవేరెను" అని ప్రస్తావించగా, మిగతా తర్జుమాలు "పూర్తియగువరకు" అని ప్రస్తావించాయి (ASV; NASB; RSV; NIV). "పూర్తి ఆయెను" అన్న మాటలో 17వ వచనం "నెరవేర్చు" అనేది చేర్చబడింది, కాని దానికంటే ఎక్కువ ఉంది. ధర్మశాస్త్రానికి సంబంధించి అన్ని విషయాలు "పూర్తి అయిన" తరువాతనే మోషే ధర్మశాస్రం నెరవేరుతుంది. యిది ఎప్పుడు, ఎలా జరిగింది? పాత నిబంధన బయల్పాటు ప్రకారం, ప్రతిది కూడ *యేసు* నందు నెరవేరింది – ఆయన బోధనలు ద్వారా కొంత నెరవేర్పు జరుగగా, ఆయన వ్యక్తిత్వం ద్వారా సంపూర్ణం అయింది. ధర్మశాస్త్రము నిర్దేశించిన ప్రకారం నెరవేర్చడానికి యేసు ఈ లోకానికి వచ్చుటకు మరో కారణం.

*యేసు ధర్మశాస్త్రమును నెరవేర్చుట ద్వారా దానిని ఆయన సంపూర్ణంగా గైకొన్నాడు.* (యిటువంటి పనిని ఆయన గాక మరెవ్వరూ జరిగించలేకపోయారు.) ఆయన "ధర్మశాస్త్రం క్రింద" జన్మించిన యూదుడు (గలతీయులకు 4:4), వాటి షరత్తులకు లోబడినవాడు. మానవ కల్పిత యూదా ఆచారములకు ప్రాముఖ్యతనివ్వక, దేవుని ధర్మశాస్త్రానికి సంపూర్ణంగా విధేయుడయ్యాడు. దేవుని చిత్తం పట్ల ఆయన వైఖరిని బాప్తిస్మ సమయంలో ఆయన మాటల్లోనే చూడవచ్చు: "నీతి యావత్తు ఈలాగు నెరవేర్చుట మనకు తగియున్నది" (మత్తయి 3:15). ధర్మశాస్త్రము ఎటువంటి జీవితాన్ని మననుండి ఆశించినదో దానిని ఆయన చూపించారు. ఆయన శోధన సమయంలోనూ, ఆయన ఈ నియమాన్ని ఉల్లంఘించాడని ఎవరూ చెప్పలేని విధంగా ఆయన నడుచుకున్నారు (మార్కు 14:55–59 చూడు).

*యేసు ధర్మశాస్త్రమును నెరవేర్చుటద్వారా ధర్మశాస్త్రములోని ఛాయలకు ఆయన నిజస్వరూపమైయున్నారు* (కొలొస్సయులకు 2:16, 17; హెబ్రీయులకు 8:4, 5; 10:1 చూడు) *అలాగే మెస్సీయాను గురించిన ప్రవచనములను నెరవేర్చినవారు* (లూకా 24:27).[18] *తర్వాత ధర్మశాస్త్రమంతటిని ఆయన నెరవేర్చాడు.* "కాలము సంపూర్ణమైయున్నది" (మార్కు 1:15) అన్న సందేశంతో తన పరిచర్యను ఆరంభించాడు. ప్రభువు భూమ్మీద చేసిన పరిచర్యకు సంబంధించి "దేవుడు తన ప్రవక్తల ద్వారా పలికిన మాట నెరవేరునట్లు" యివన్ని జరిగెను అని అన్నాడు (మత్తయి 1:22; 2:23; 3:3; 4:14లను చూడు).

*అన్నింటికంటె ముఖ్యంగా, పాపము, దాని సంబంధ శిక్షలనుండి శాశ్వత పరిష్కారాన్ని ఆయన చూపించడం ద్వారా ధర్మశాస్త్రాన్ని ఆయన నెరవేర్చాడు.* పాపము, దాని యొక్క పరిణామాల గురించి చెప్పడానికే ధర్మశాస్త్రం అనుగ్రహించబడింది గాని దాని విషయంలో పరిష్కారమియ్యుటకు ధర్మశాస్త్రం ఏమీ చేయలేకపోయింది (రోమీయులకు 8:3 చూడు). యేసు సిలువలో చనిపోవడం ద్వారా మన పాపములకు శిక్షను తనమీద వేసుకున్నవాడయ్యాడు (2 కొరింథీయులకు 5:21; గలతీయులకు 3:13ను చూడు). ఆయన "సమాప్తమైనది" అని చివరిగా సిలువలో అరిచాడు (యోహాను 19:30). ఆయన జీవితం మాత్రమే సమాప్తమవలేదు గాని, సర్వమానవాళి పాప పరిహార్థం ఆయన చేసిన బలియాగం (1 కొరింథీయులకు 15:3) కూడ సమాప్తమైంది.

యింతకుముందు మనం చెప్పుకున్న మిగతా రెండు భావాల ద్వారా కూడ యేసు ధర్మశాస్త్రాన్ని *"నెరవేర్చాడు"* "నెరవేర్చుట = చేయుట, పూర్తిచేయుట" "నింపుట =

ముగిసిన.” ఈ మూడు భావాలననుసరించి ఆయన ధర్మశాస్త్రాన్ని నెరవేర్చుట ద్వారా “అంతయూ నెరవేరింది.” ఈ నెరవేర్చబడిన ఒడంబడిక ద్వారా పాత నిబంధన ప్రక్కన పెట్ట బడింది, క్రొత్త నిబంధన పరిచయం గావించబడింది. “ఆ సంతానము (క్రీస్తు) వచ్చువరకు అది (ధర్మశాస్త్రము) అతిక్రమములను బట్టి దానికి తరువాత యియ్యబడెను” మరియు ఆ సంతానము క్రీస్తు అని స్పష్టంగా పేర్కొంటున్నాడు (గలతీయులకు 3:19, 16; నొక్కి చెప్పింది నాది). విశ్వాసమువలన నీతిమంతులని తీర్చబడుటకు ధర్మశాస్త్రము మనకు బాల శిక్షకుడాయెను. అయితే విశ్వాసము వెల్లడి ఆయెను గనుక యిక బాల శిక్షకుని క్రింద ఉండము (గలతీయులకు 3:24, 25) అని పౌలు పేర్కొంటున్నాడు. ధర్మశాస్త్రం గురించి హెరోల్డ్ ఫౌలర్ యిలా వ్రాస్తున్నాడు,

> … యేసు తన జీవితం ద్వారాను, తన సందేశం ద్వారాను, తన శ్రమలు, తన మహిమ, సంఘము ద్వారాను, లేదా తన మహిమార్థ పాలన ద్వారాను, దేవుని యొక్క విలువలు, ప్రవచనాల్లో [పాత నిబంధన] పేర్కొనబడిన నియమాలకు తగినట్టుగా ప్రతి కార్యమును ఆయన నెరవేర్చి పూర్తి చేశాడు.[19]

యేసు పాత నిబంధనను ఎత్తి “మేకులతో సిలువకు కొట్టి” (కొలొస్సయులకు 2:14) “తన శరీరమందు” (ఎఫెసీయులకు 2:15) దానిని తుడిచివేశాడు. అదే సమయంలో తన మరణము ద్వారా నూతన నిబంధన వెలుగులోనికి తేబడింది (హెబ్రీయులకు 9:15–17 చూడు).

అయితే మీలో ఎవరైనా ఈ విషయం అడుగవచ్చు: “ఒక్క నిమిషం! యేసు ప్రభువు ఈ లోకమునకు వచ్చినది ధర్మశాస్త్రాన్ని నెరవేర్చడానికి, దానిని తుడిచివేయుటకు కాదు అని మీరు యిందాక చెప్పారు కదా! మరిప్పుడు ధర్మశాస్త్రము నెరవేర్చబడగానే యిది కొట్టివేయబడింది అని చెబుతున్నారు గదా! రెండింటి మధ్య వ్యత్యాసం ఉందా లేదా రెండూ ఒకటేగదా?” అయితే వ్యత్యాసం ఏమిటంటే, *దేవుని వాక్యాన్ని అర్థంచేసుకునే విధము*, యిదే ముఖ్యమైన వ్యత్యాసం.

మీకు, నాకు మధ్య ఒక ఒప్పందం కుదిరిందనుకుందాం. మీరు “చేసిపెట్టిన పనులకు” నెలకింత చొప్పున మీకు డబ్బులిస్తానని ఆ ఒప్పందంలో వ్రాసుకుంటాము. యిప్పుడు ఈ సన్నివేశాన్ని ఊహించండి. చేసుకున్న ఒప్పందాన్ని నెరవేర్చడం లేదని నేను ప్రకటించి, ఒప్పందాన్ని విఫలం చేయుటకు అన్ని ప్రయత్నాలు చేస్తుంటే ఎలా ఉంటుందో ఊహించండి. మన ఒప్పంద పత్రాన్ని మీ కళ్ళముందే చించివేస్తుంటే, మీరు నా గురించి ఏమనుకుంటారు? మన ఒప్పందం మీద, నా మీద మీకు ఎలాంటి అభిప్రాయం ఉంటుంది?

యిప్పుడు రెండవ సన్నివేశాన్ని ఊహించండి. మన మధ్య కుదిరిన ఒప్పందాన్ని రద్దుచేసుకుంటున్నానని ఒక అపవాదం నామీద వచ్చిందనుకోండి. దాన్ని గ్రహించి నేను వెంటనే మీ వద్దకు వచ్చిన ఒప్పంద విషయంలో మీకు సంపూర్ణ భరోసాను యిచ్చాననుకోండి, అలాగే, మీకు వాగ్దానం చేసిన ప్రతి పైసాను తీర్చాననుకోండి. ఈ రెండు సన్నివేశాలను మనస్సులో ఉంచుకుని, యిది ఆలోచించండి: ఒప్పందాన్ని నెరవేర్చిన తరువాత యిక మీరు ఏ బంధకములోనూ లేనట్లే. కాబట్టి ఈ రెండు సన్నివేశాల్లోనూ ఆఖరి ఫలితం ఒకేవిధంగా ఉంటుంది. రెండింటిలోను డబ్బులను గురించిన వాదన ఉంది. ఏదేమైనా,

రెండు సన్నివేశాల్లోనూ నా ప్రవర్తనలో భారీ తేడా ఉంది కదా! మొదటి సన్నివేశంలో నాకు ఒప్పందం పట్ల ఏ మాత్రమూ గౌరవం లేదు, అయితే రెండవ దానిలోని ఒప్పందం గురించి ప్రత్యేక శ్రద్ధ కలిగియున్నాను.

పాత నిబంధన నెరవేర్చబడిన తరువాతే, అది దేవుని ప్రజలపై గల అజమాయిషీని కోల్పోయింది. అయితే, ఈ మధ్య సమయంలో, ధర్మశాస్త్రం పై యేసుకు అత్యంత గౌరవం ఉందని అందరికీ తెలియాలని ఆయన ఆశించాడు. దేవుని న్యాయవిధులు అంటే అవి ఆయన వ్యక్తిత్వానికి, స్వరూపానికి నిదర్శనం.[20] ఒకరు దేవున్ని గౌరవించి, ఆయన న్యాయవిధులను గౌరవించకుండా ఉండలేరు. అందుకనే యేసు ప్రభువు ఆ ధర్మశాస్త్రపు విధులను నిర్వర్తించడానికి, నెరవేర్చడానికి పూనుకున్నారు.

## దేవుని వాక్యాన్ని మనం గౌరవించాలి (5:19, 20)

**మంచి మరియు చెడు ఉదాహరణలు (19 వచనం)**

యేసు ధర్మశాస్త్రాన్ని తాను గౌరవించిన రీతిగానే తన మాటలు వింటున్నవారు కూడ గౌరవించాలని ఆశించాడు. 19వ వచనంలో ఆయన ఈ మాటలతో వారిని ప్రోత్సహించాడు,

> కాబట్టి యీ యాజ్ఞలలో మిగుల అల్పమైన యొకదానినైనను మీరి, మనుష్యులకు ఆలాగు చేయబోధించువాడెవడో, వాడు పరలోక రాజ్యములో మిగుల అల్పుడనబడును; అయితే వాటిని గైకొని బోధించువాడెవడో వారు పరలోక రాజ్యములో గొప్పవాడనబడును.

"రద్దు చేయుట" అనే పదము 17వ వచనంలో "కొట్టివేయుట" అనే పద మూలంనుండే వచ్చింది.[21] 19వ వచనంలో KJV "విరగగొట్టు" అనే పదమును వాడింది. బుద్ధిపూర్వకంగా ధర్మశాస్త్రమును అతిక్రమించుట ద్వారా గౌరవాన్ని యివ్వకపోతే, తనకు ధర్మశాస్త్రం ప్రాముఖ్యం కాదని ప్రదర్శించుచున్నాడు. క్రియలద్వారా, దానిని "ఎత్తివేశాడు."

"మిగుల అల్పమైన ఒక ఆజ్ఞను" అన్న వాక్యమునకు కొంత వివరణను యివ్వాలి. మోషే ధర్మశాస్త్రములోని న్యాయ విధులను యూదా మత బోధకులు 613 న్యాయ విధులను లెక్కించారు. ఈ 613 న్యాయ విధులను గుర్తు పెట్టుకోవడం కష్టం కాబట్టి వారు వీటిని రెండు విభాగాలుగా విభజించారు. అది "భారమైనవిగా" (భారీ, గొప్ప, అధికం) మరియు "సులభమైనవి" (తక్కువ, తేలికపాటి, అల్పము). బరువైనది, గొప్పది లేదా అధికమైనవిగా పిలువబడుతున్న వాటికి వారు ప్రాధాన్యం కల్పించారు. యేసు పరిసయ్యులతో మాట్లాడుతూ యిటువంటి పదములనే వాడుతున్నాడిక్కడ. "మీరు ... ధర్మశాస్త్రములో, ప్రధానమైన విషయములను, అనగా న్యాయమును, కనికరమును, విశ్వాసమును విడిచి పెట్టితిరి" (మత్తయి 23:23). దీనిని మనస్సులో ఉంచుకుని ధర్మశాస్త్రోపదేశకుడు యేసును ఈ విధంగా ప్రశ్నించాడు, "బోధకుడా, ధర్మశాస్త్రములో ముఖ్యమైన ఆజ్ఞ ఏది?" (మత్తయి 22:35; 35–40 చూడు). యేసు మిగుల అల్పమైన యొక ఆజ్ఞ గురించి మాట్లాడుతున్నప్పుడు, ఆయన మాటలు వింటున్న వారి మనసులలోని "సులభమైన," "అల్పమైన" ఆజ్ఞను గురించి ఆయన ఉదహరిస్తున్నాడు. అలాగే దేవుని ఆజ్ఞలన్నియు ప్రధానమైనవని, వేటిని కూడ మనము

మీరకూడదని ఆయన బోధిస్తున్నాడు.

కొద్దికాలంలోనే యేసు క్రీస్తు తన మరణం ద్వారా మోషే ధర్మశాస్త్రాన్ని రద్దుచేస్తుండగా ఆయన ఎందుకు దీనికి అంత ప్రధాన్యతను యిచ్చాడని కొంతమంది ఆశ్చర్యపోవచ్చు. ఒక కారణమేమంటే, ఎవరయితే మోషే ధర్మశాస్త్రాన్ని గౌరవించుట లేదో, అట్టివారు యేసుని మాటలను లెక్కచేయరు.[22] వీరి అవిధేయత స్వభావం నూతన నిబంధనలోకి మార్చబడినను కొనసాగుతుంది.

ధర్మశాస్త్రంలోని ఆజ్ఞలలో "మిగుల అల్పమైన ఆజ్ఞలను" పాటించమని వారిని మాత్రమే యేసు ప్రభువు ఖండించుట లేదు గాని, "తమకు లాగానే యితరులు కూడ యిలాగే చేయాలని" బోధించువారిని కూడ ఆయన ఖండిస్తున్నాడు. ఎవరైన ఒకరు ఉద్దేశపూర్వకంగా ఆజ్ఞను అతిక్రమించినప్పుడు సహజంగానే వారు తాము చేసిన తప్పును సమర్థించుకుంటారు. "యిదేమంత పెద్ద గొప్ప ఆజ్ఞేమి కాదు కాబట్టి మనం దీనికి లోబడవలసిన అవసరం లేదు" అని యితరులతో చెప్పుతారు. యిందుకు అవసరమైతే, ఉదాహరణను జోడించి మరీ యితరులకు బోధిస్తారు. అందుకనే యేసు చెప్తున్నారు, "యిటువంటి వారు పరలోక రాజ్యంలో మిక్కిలి అల్పులనబడుదురు."

అయితే యిందుకు విరుద్ధంగా, "పెద్దదని," లేక "చిన్నదని" గాక "ప్రతి ఆజ్ఞను గైకొని బోధించువాడు పరలోక రాజ్యములో గొప్పవాడనబడును" అని యేసు చెప్తున్నారు. పరలోక రాజ్యము అనుమాట యేసు ప్రకటించిన "సమీపిస్తున్న రాజ్యమును" (4:17) సూచిస్తుంది. మరో మాటలో చెప్పాలంటే, యిది "ఆయన స్థాపించనున్న సంఘమును సూచిస్తుంది."[23]

పరలోక రాజ్యములో కొంతమంది "అల్పులు" అని మరికొంతమంది "గొప్పవారు" అని పిలువబడతారని యేసు చెప్పారు. దీని అర్థం ఏమిటి? దీని గురించి ఆర్. టి. ఫ్రాన్స్ యిలా తెలియజేస్తున్నాడు, "యిది అంతిమ బహుమానములను సూచించుట లేదు గాని శిష్యత్వంలోని శ్రేష్ఠతను తెలియజేస్తుంది."[24] యిక్కడ వాడబడిన పదాలు గమ్మత్తైన వ్యత్యాసాన్ని కనబరుస్తాయి: *అల్పమైన* ఆజ్ఞను రద్దు చేయువాడు *అల్పుడవుతాడు*. దీనికి వ్యతిరేకంగా చేయువాడు: గొప్పవాడవుతాడు. దీనిని మనం ఈ విధంగా అన్వయించవచ్చు. దేవుని న్యాయ విధులకు లోబడక, యితరులు లోబడకుండా ఉండునట్లు వారికి దుర్బోధ చేయువాడు, ఆయన దృష్టిలో నీచుడవుతాడు (అల్పుడు). అటువంటి వ్యక్తికి బోధచేయుటకు సంఘములో అనుమతించకూడదు. దేవుని న్యాయ విధులను గైకొని వాటిని యితరులు అనుసరించేలా వారికి బోధించువాడు దేవుని దృష్టిలో గొప్పవాడవుతాడు. యిటువంటి వ్యక్తులు దేవుని సంఘంలో బోధించుటకు అర్హులు.

**చాలా చెడ్డ ఉదాహరణలు (20 వచనం)**

దేవుని యొక్క ఆజ్ఞలను మీరి, యితరులను కూడ వాటిని పాటించకుండా చేయువారి గురించి యేసు బోధిస్తున్నప్పుడు, ఆయన మనసులో యూదులు బోధకులుగా, నీతిమంతులుగా ఎంచి గౌరవిస్తున్న శాస్త్రులు మెదిలారు. క్రీస్తుని మాటలు వింటున్నవారికి ఈ తరువాత మాటలు అంతగా రుచించియుండకపోవచ్చు: "శాస్త్రుల నీతికంటెను పరిసయ్యుల నీతికంటెను మీ నీతి[25] అధికము కానియెడల మీరు పరలోక రాజ్యములో ప్రవేశింపనేరరని మీతో చెప్పుచున్నాను" (5:20). యిక్కడ వ్రాయబడిన పదం "శాస్త్రి" scribe (*grammateus*) అనే

పదమునకు "లిఖించువాడు" అని అర్థము (*gramma* "వ్రాయబడినది అను మాటనుండి వచ్చినది").[26] యేసు కాలంలో, శాస్త్రులు ధర్మశాస్త్రాన్ని నేర్చుకొనుటకు, బోధించుటకు నియమింపబడినవారు.[27] "పరిసయ్యులు" (Pharisee) అను మాట గ్రీకు పదంనుండి తీయబడినది. దీనికి "వేరుపరచబడినవాడు"[28] అని అర్థం. మోషే ధర్మశాస్త్రంలోని ఆచారములు, నియమాలు, న్యాయవిధులను అనుసరించుటకు పరిసయ్యులు తమను తాము యిందుకోసం "వేరుపరచుకొని" సమర్పించుకున్నవారు. "శాస్త్రులు, పరిసయ్యులు" అని యేసు సంబోధించినప్పుడు, ఇశ్రాయేలు దేశంలోని విద్యావంతులను, అత్యాసక్తిగలవారిని గూర్చి ఆయన మాట్లాడుతున్నాడు. "తమ లెక్క ప్రకారం, అలాగే ప్రజలు దృష్టిలో వారు అధిక నీతిమంతులు."[29] "వారికంటె మన నీతి యింకా అధికం ఎలా అవుతుందని" యేసు మాటలు విన్నవారు ఆశ్చర్యపోయి ఉంటారు.

జాన్ ఆర్. డబ్ల్యూ, స్టాట్ యిలా చెప్తున్న దానిని ఆలోచించు. శాస్త్రుల, పరిసయ్యుల నీతికంటె మన నీతి "స్థాయిలో గాక, మన సత్కార్యములలో వారి కంటె అధికముగానుండాలి." శాస్త్రులు, పరిసయ్యులు 230 ఆజ్ఞలను అనుసరిస్తున్నారు కాబట్టి, మనం 231 ఆజ్ఞలననుసరించాలని యేసు యొక్క ఉద్దేశం కాదు. మన "హృదయాంతరంగములనుండి వచ్చినదై మన క్రియలలో నీతి కనబడాలని"[30] ఆయన ఆశిస్తున్నాడు.

యేసు అనేకమార్లు, శాస్త్రులు, పరిసయ్యుల నీతిలోని సారహీనతను బయటపెట్టారు. లూకా 18:9-14 వాక్య భాగంలో ప్రభువు చెప్పిన సుంకరి, పరిసయ్యుల ఉపమానాన్ని చూడండి లేదా మత్తయి 23లో యేసు వారిని తీవ్రంగా ఖండించిన విధమును చూడండి. మీరు కొండమీది ప్రసంగాన్ని దాటి వెళ్ళనవసరం లేకుండానే, తరువాత అధ్యాయంలో "వేషధారులారా" (6:2, 5, 16) అను మాట కనబడుతుంది. ఈ వాక్య భాగమును చదువునప్పుడు "వేషధారులు" అనే మాటకు బదులుగా "శాస్త్రులు, పరిసయ్యులు" అనే మాటతో చదువు (మత్తయి 23:13, 14, 15లను పోల్చి చూడు).

యిక్కడ మరియు యితర చోట యివ్వబడిన వాక్య భాగాలను అనుసరించి శాస్త్రులు, పరిసయ్యుల, తప్పిదములను, లోపములను మనం లెక్కంచవచ్చు. వారు నైతికంగా నీతిపరులై, యథార్థవంతులై ఉండుటకు గాక, వారు ఎల్లప్పుడూ, ఆచారాలు, సంప్రదాయాలకోసం అక్కర చూపేవారు. దేవుని ఆజ్ఞలను గాక, మానవ కల్పిత పండుగలు, ఆచారముల కోసం తప్పించేవారు (మత్తయి 15:3-6 చూడు). వారు దేవున్ని కాకుండా తమకు తమ్మును మహిమపరచుకునేవారు. వారు స్వనీతిపరులు, యితరుల గురించి అంతగా ఆలోచించువారు కాదు.

శాస్త్రులు, పరిసయ్యులు తమ యొక్క బోధనలలో బాహ్యస్వరూపం గురించి మాత్రమే బోధిస్తారు. ఆంతర సౌందర్యం గురించి పట్టించుకోరు (మత్తయి 23:25-28ను చూడు) గనుక చివరికి వారు వైఫల్యంపొందారు. లూకా 16:15లో యేసు వారి గురించి యిలా వ్యాఖ్యానిస్తున్నారు, "మీరు మనుష్యుల యెదుట నీతిమంతులని అనిపించుకొనువారు గాని దేవుడు మీ హృదయములను ఎరుగును. మనుష్యులలో ఘనముగా ఎంచబడునది దేవుని దృష్టికి అసహ్యం." 5వ అధ్యాయంలోని చివరి భాగంలో చెప్పబడ్డ ఉదాహరణ లలో, పాపం యొక్క బాహ్యరూపం ఒక్కటే ఖండింపబడలేదు, దాని వెనుకనున్న హృదయపు వైఖరి కూడ ఖండింపబడింది. యేసు కేవలం హత్యను మాత్రమే ఖండింప

లేదుగాని, దానికి కారణమైన కోపమును కూడ ఖండించారు (మత్తయి 5:21, 22). వ్యభిచారం తప్పని చెప్పడం మాత్రమే కాక దానికి మూలమైన మోహపు చూపు కూడ పాపమని యేసు చెప్పారు (27, 28 వచనాలు).

5:20 వాక్య భాగం గురించి చివరిగా రెండు విషయాలు క్రమముగా ఉన్నాయి. మొదటిగా, 19వ వచనంలో యేసు ప్రభువు రాజ్యములోనున్నవారి గురించి ("అల్పులు" మరియు "గొప్పవారు") మాట్లాడుతుండగా, 20వ వచనములో రాజ్యములో *ప్రవేశించువారి* గురించి ఆయన మాట్లాడుతున్నారు. రాజ్యములో (సంఘం) ప్రవేశించాలంటే, కేవలం బాహ్య రూప విధానాలను (యేసు ప్రభువని నోటితో ఒప్పుకుని బాప్తిస్మం పొందడం) అనుసరించడం మాత్రమే గాక, "యే ఉపదేశక్రమమునకు మీరు అప్పగింపబడితిరో, దానికి *హృదయపూర్వకముగా* లోబడినవారై" ఉండాలి (రోమీయులకు 6:17; నొక్కి చెప్పింది నాది).

రెండవదిగా, యూదా సమాజంలో శక్తివంతమైన మతపర గుంపులుగా పిలువబడుతున్న శాస్త్రులు మరియు పరిసయ్యులు గురించి యేసు తక్కువగా చూపిస్తూ మాట్లాడడంవలన సమాజంలో శక్తివంతమైన నాయకులతో పోరుకు సన్నద్ధమయ్యారు. యిటువంటి ప్రతిపాదన చేయడంవలన ఆయన తన మరణ శాసనం పై తనే సంతకం పెట్టుకున్నట్టయింది. తద్వారా యేసు పైకి కనబడే మతం గురించి మనల్నందరినీ హెచ్చరిస్తున్నారు, దాని కొరకే ఆయన జీవితాన్నే సమర్పించాడు.

**ముగింపు**

యేసు దేవుని వాక్యము పట్ల అత్యంత గౌరవాన్ని కనబరచారని అలాగే మనం కూడ దేవుని బయల్పాటు గురించి గౌరవం కలిగియుండాలని ఈ అధ్యయనం ద్వారా నేర్చుకుంటున్నాం. ముగించబోయేముందు, పాత నిబంధన పట్ల మన వైఖరి ఎలా ఉండాలన్న విషయం గురించి కొంత నేర్చుకుందాం. యేసు క్రీస్తు సిలువలో చనిపోయిన తరవాత పాత నిబంధన "నెరవేర్చబడి పూర్తి అయింది" కాబట్టి యిక దాని అవసరం మనకు లేదని కొంతమంది భావిస్తుంటారు. వారు పాత నిబంధనను చదువరు, ధ్యానం చేయరు. ధర్మశాస్త్రము, ప్రవచనములు నెరవేరుటకు ముందు కొద్దిసేపు యేసు ప్రభువు కొండమీద ప్రసంగాన్ని చేశారని గుర్తు పెట్టుకోండి. ఈ నెరవేర్పు గురించి ఆయనకు తెలుసు. అయినాగాని, ధర్మశాస్త్రం పట్ల ఆయనకు గౌరవం ఏమాత్రం తగ్గలేదు.

రెండు తీవ్రతలను మనం అదుపులో ఉంచుకోవాలి. ఒకటి, "పాత నిబంధన మరియు క్రొత్త నిబంధనకు మధ్య వ్యత్యాసంలేదు." ఈ రెండు కూడ నేడు క్రైస్తవులను బంధించియుండేవి, రెండవది "నేడు క్రైస్తవులకు అన్వయించదగ్గ విషయమును పాత నిబంధన యివ్వలేదు" నిజమే. కాని దీనితో క్రైస్తవులు ఏ ప్రయోజనం లేదనడం అవాస్తవం (రోమీయులకు 15:4; 1 కొరింథీయులకు 10:11ను చూడు). 5వ అధ్యాయాన్ని అధ్యయనం చేస్తుండగా, పాత నిబంధనకు, యేసు మాటలకు గల సంబంధాన్ని స్పష్టంగా చూడగలం. యేసు యొక్క బోధనలకు పాత నిబంధనే నేపథ్యంగా ఉంది. ఎక్కువమార్లు నేపథ్యమును గ్రహించడం ద్వారానే యేసు యొక్క బోధనల పూర్తి సారాంశాన్ని గ్రహించగలం.

ఈనాటి క్రైస్తవులు వలె కాక మొదటి శతాబ్దంలోని క్రైస్తవులు పాత నిబంధనను

యిష్టపడేవారు. క్రొత్త నిబంధన ఏర్పడక ముందు వారికందుబాటులో ఉన్న ఏకైక "లేఖన గ్రంథము" – పాత నిబంధన గ్రంథము. ఒకవేళ మీరు క్రొత్త నిబంధనను అసాంతం చదివినట్టయితే, పాత నిబంధనలోని వాక్య భాగాలను ఏ విధంగా యిందులో ఉపయోగించుకున్నారో అర్థమవుతుంది. "పాత నిబంధన, క్రొత్త నిబంధనలో దాగి ఉంది. అలాగే క్రొత్త నిబంధన పాత నిబంధనను బయలుపరచింది" అని ఒకరు అన్నారు. దేవునితో మనకు గల ఒడంబడికను క్రొత్త నిబంధన తెలియజేస్తుంది కాబట్టి దీనికి ప్రాధాన్యతనివ్వాలి. అలాగే పాత నిబంధనను నిర్లక్ష్యం చేయకూండుటకు జాగ్రత వహించాలి.

---

సూచనలు

[1]ఇంగ్లీషు వ్యాకరణలో అవతలి వ్యక్తిని గురించి మాట్లాడుతున్నప్పుడు "తృతీయ పురుషుని" ఉపయోగిస్తాం. ఎదుటి వ్యక్తితో మాట్లాడుతున్నప్పుడు "ద్వితీయ పురుషుని" ఉపయోగిస్తాం. మన గురించి మాట్లాడేటప్పుడు "ప్రథమ పురుషుని" ఉపయోగిస్తాం. [2]"చెప్పినది మీరు విన్నారు కాని నేను మీతో చెప్పినదేమనగా" (ఇటువంటివే) అనే పదాల్ని ప్రభువు ఆరు సార్లు వాడారు. విడాకులు (31, 32 వచనాలు) విషయం, వ్యభిచారం (27–30 వచనాలు) క్రింద వేరే భాగంలో చేర్చబడితే, ఐదు మాత్రమే ఉంటాయి. [3]"లేఖనాలు" అన్న మూడవ భాగం ఉంది. కీర్తనల గ్రంథం వీటికి ముందు ఉంది. యిది మోషే ధర్మశాస్త్రం, ప్రవక్తలు, కీర్తనలు గ్రంథంతో కలిపి చెప్పబడుతుంది (లూకా 24:44ను చూడు). [4]ఈ పదం *luo* ("to loose" వదలడం) *kata* ("దాని ప్రకారం") అన్న పదంతో బలపర్చబడింది. [5]Walter Bauer, "A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature," fourth rev. and aug. ed. by William F. Arndt and F. Wilbur Gingrich (Chicago: The University of Chicago Press, 1952), 415. [6]"కొట్టివేయడం" అను పదం *katargeo* అను పదంనుండి వచ్చింది. యిది *kataluo* కు సమానార్థమైనది. [7]ఇశ్రాయేలు దేశంను నడిపించుటకు యిచ్చిన రాజ్యాంగ విధులే "న్యాయపర విధులు." [8]ఈ మూడు భాగాలు "అక్వేనాస్ ముందున్నది కాకపోవచ్చు D. A. Carson, "Matthew," *The Expositor's Bible Commentary,* vol. 8 [Grand Rapids, Mich.: Regency Reference Library, Zondervan Publishing House, 1984], 143). Thomas Aquinas was a Roman Catholic విద్యావేత్త క్రీ.శ. 1225-1274 మధ్యలో యితడు జీవించాడు. [9]Geoffrey W. Bromiley, *Theological Dictionary of the New Testament,* abr., ed. Gerhard Kittel and Gerhard Friedrich, trans. Geoffrey W. Bromiley, Abridged in One Volume (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1985), 867. [10]Bauer, 677.

[11]ధర్మశాస్త్రం తన లక్ష్యాన్ని నెరవేర్చలేకపోయిందని రోమా 7, యితర చోట్ల పౌలు ప్రస్తావించాడు. సమస్య ధర్మశాస్త్రంలో లేదు. మానవులలో ఉంది. [12]R. T. France, *The Gospel According to Matthew,* Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Inter-Varsity Press, 1985), 114-15. [13]Ibid., 115. [14]KJVలో "రవ్వంత" అని ఉంది. [15]KJVలో "శీర్షిక" అని ఉంది. యిది లాటిన్ పదం వ్రాతలలోని చిన్న గుర్తును యేసు సూచిస్తున్నాడు. [16]W. E. Vine, Merrill F. Unger, William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 635. దానిని ఆంగ్లములోని "e" మరియు "c" లోని ఒక చిన్న గీత యొక్క వ్యత్యాసముతో పోల్చవచ్చు. [17]D. F. Hudson, *Teach Yourself New Testament Greek* (London: English Universities Press, 1967), 166. [18]ఒకవేళ ధర్మశాస్త్రమును, ప్రవచనములను ఎత్తివేయుటకు యేసు క్రీస్తు వచ్చినట్టయితే, మెస్సీయ ప్రవచనం బలమైన రుజువులను ఎత్తివేయబడియుండాలి. [19]Harold Fowler, *Matthew I,* Bible Study Textbook Series (Joplin, Mo.: College Press, 1968), 247. [20]Robert H. Mounce, Matthew, New International Biblical Commentary (Peabody, Mass.: Hendrickson Publishers, 1991), 44.

[21]"రద్దుచేయుట," "ఎత్తివేయుట" *luo* ("to loose") అన్న పదం నుండి వచ్చాయి. [22]తన ఆజ్ఞలకు ప్రజలు లోబడియుండాలని యేసు ఆశించారు (మత్తయి 7:26, 27). [23]Albert Barnes, *Notes on the New Testament: Matthew and Mark*, ed. Robert Frew (Grand Rapids, Mich.: Baker Book House, 1970), 51. [24]France, 116. [25]"నీతి" అంటే "మంచి చేయడం." ప్రత్యేకించి, ధర్మశాస్త్రమునకు లోబడియుండడం సూచిస్తుంది. [26]*The Analytical Greek Lexicon* (London: Samuel Bagster & Sons, 1971), 82. [27]మొదటి శతాబ్దంలో పాలస్తీనాలో

“ధర్మశాస్త్రోపదేశకులు” ఉండిరి (మత్తయి 22:35ను మార్కు 12:28తో పోల్చి చూడు). [28]Vine, 470. [29]McGarvey, 53. [30]John R. W. Stott, *The Message of the Sermon on the Mount*, The Bible Speaks Today series (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1978), 75.